కర్నూలు | నంద్యాల
వార్త
6 ఏప్రిల్ 2026 సోమవారం పేజీలు 4

## వాకింగ్ చేయడం ఆరోగ్యానికి మంచిది మాజీ మంత్రి బుగ్గన



**డోన్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**
ప్రజలు వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిదని రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు ఆదివారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు వైసీపీ నాయకులు కార్యకర్తలతో వాకింగ్ చేస్తూ గత ప్రభుత్వంలో ప్రజలకు కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే నేడు అధికారులు పట్టించుకోకుండా నిరుపయోగంగా మారుస్తున్నారని బుగ్గన ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు నాయకులు ఇక్కడున్న భవనంలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఉపయోగపడే వాకింగ్ ట్రాక్టర్ మాత్రం అధ్వానంగా మారుస్తున్నారంటూ మండి పడ్డారు వాకింగ్ ట్రాక్ పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ప్రశాంతత కోసం వచ్చి వాకింగ్ చేసి వెళ్తారు అపరిశుభ్రంగా ఉంటే మాత్రం ఎవరు రారన్నారు వాకింగ్ అనంతరం ప్రారంభానికి ఏర్పాటు కాబోతున్న ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు తన హాయంలో చేస్తున్న ప్రతి పని శాశ్వతంగా ఉండాలని సంకల్పంతోనే డోన్ లో ప్రతి అభివృద్ధి పని శాశ్వతంగా ఉంటుందని పేర్కొన్నారు ఆయన వెంట ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి మండల అధ్యక్షులు సోమేశ్ యాదవ్ 30వ వార్డు గడ్డం సురేష్ దొరపల్లి చిరంజీవి మల్యాల శ్రీనివాసరెడ్డి న్యాయవాది నాగభూషణం రెడ్డి క్వాలిటీ అబ్దుల్లా కటికే మహేష్ విశ్వనాథరెడ్డి పూజారి వంశీపాలుట్ల రఘురాం ఎర్రి స్వామి తాడూరు బంగారు జయచంద్ర మోలాలి డీలర్ కృష్ణ నాయకులు పాల్గొన్నారు



## చే(నేత)ల..రాజకీయం..!

- ఎమ్మిగనూరులో రాజకీయ వేడి
- చేనేత సహకార సంఘానికి వంద కోట్లకుపైగా ఆస్తులు..
- నియోజకవర్గంలో బలంగా ఉన్న చేనేత సామాజికవర్గం..
- ఎమ్మిగనూరు సొసైటీ దుకాణాలను ఆప్కోలో విలీనం చేస్తారన్న ప్రచారం..
- సొసైటీ ఆస్తులపై టీడీపీ నేతలు కన్నేశారని వైసీపీ ఆరోపణలు..!
- లాభాల్లో ఉన్న సొసైటీని అప్పుల్లో ఉన్న ఆప్కోలో ఎలా కలుపుతారని ప్రశ్న..?
- సొసైటీ సెక్రటరీని రాత్రికి రాత్రే బదిలీ.?
- జౌళి శాఖ కమిషనర్ లేఖను ఎందుకు బయటపెట్టడం లేదు..?





• వివరాలు 2లో

## అమరావతిపై.. అధికార హడావుడి ..!

- జిల్లా ప్రజల్లో కనిపించని స్పందన
- న్యాయ రాజధాని ఆశలు అడియాశలే
- హైకోర్టు బెంచ్ ఏర్పాటు కూడా జాప్యమే





**రాష్ట్ర రాజధానిగా అమరావతిని పార్లమెంటు చట్టబద్ధత ఇవ్వడంపై అధికార పార్టీ అధికారిక హంగామా చేస్తుంది. అమరావతి ప్రాంతం మినహాయిస్తే ఇతర ప్రాంతాల్లో అంతగా స్పందన లేదని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాలో అమరావతికి పార్లమెంటు చట్టబద్ధత అనే విషయంపై ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పవచ్చు. అమరావతి రాజధాని నిర్ణయం పాత విషయమే.. ఇప్పుడు పార్లమెంటు అప్రూవల్ మాత్రమే వచ్చింది. ఇందులో కొత్తేముంది అనే తరహాలో స్పందన వినిపిస్తోంది. అయితే సీనియర్ సిటిజన్లు మాత్రం కర్నూలు ప్రాంతానికి అన్యాయం జరిగిందని.. న్యాయ రాజధాని ఇవ్వాల్సిందేనని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అమరావతికి చట్టబద్ధత తీసుకురావడంపై ప్రజల్లో అవగాహన ఉత్సాహం నింప లేకపోయిందని చెప్పవచ్చు.**

**కర్నూలు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించింది. ఈ బిల్లుకు బుధవారం రోజున లోక్‌సభ ఆమోదం తెలుపగా... గురువారం రోజున రాజ్యసభ ఆమోదం తెలిపింది. దీంతో అమరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా అధికారికంగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026ను పార్లమెంటు ఆమోదించినట్టు అయింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత అంశం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ అంశంపై ప్రజల స్పందన ఒక్క దిశలో కాకుండా విభిన్న కోణాల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా రైతులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు వంటి వర్గాల మధ్య అభిప్రాయ భేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అమరావతి ప్రాంతంలో భూములు ఇచ్చిన రైతులు రాజధాని కొనసాగింపునే కోరుతున్నారు.
ఇదే సమయంలో...

• వివరాలు 2లో



## బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం

**: రాష్ట్ర మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా నివాళులు అర్పించారు. నగరంలోని ఆర్.ఎస్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం అని కొనియాడిన మంత్రి, యువతరం ఇటువంటి మహనీయుల చరిత్ర తెలుసుకోవాలని సూచించారు.

## డా.బాబుజగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివి

**– ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్**

**పత్తికొండ,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:**
భారతదేశం తొలి దళిత ఉప ప్రదానిగా డా.బాబుజగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. ఆదివారం స్తానిక తెలుగుదేశం పార్టీ కార్యలయంలో డా.బాబుజగ్జీవన్‌రామ్ 119వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు సమానత్వానికి ప్రతీకగా నిలిచిన బాబుజగ్జీవన్‌రామ్ జీవితం భారత ప్రజాస్వామ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అంటరాని తనాన్ని ఎదురించి అట్టడుగు వర్గాల ఆత్మగౌరవానికి ఆయన ఆశాకిరణం అయ్యారన్నారు. స్వాతంత్ర పోరాటం నుంచి సామాజిక న్యాయం వరకు ఆయన పోరాటం విశిష్టమైనదన్నారు. వ్యవసాయం, కార్మిక సంక్షేమం, జాతీయ ఆహార విధానాల్లో ఆయన ముద్ర అపారమైనదని, ఆ మహనీయుని జయంతి సంధర్భంగా ఆయన అడుగుజాడల్లో నడుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.




## వేసవికి వరంగా.. తాటి ముంజలు..!

**- బనగానపల్లెలో ముంజల సందడి, పెరుగుతున్న గిరాకి**

**వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో బనగానపల్లె పట్టణంలో తాటి ముంజల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోంది. పట్టణంలోని ప్రధాన సెంటర్లు, రహదారి పక్కల ప్రాంతాలు, మార్కెట్ ప్రాంగణాల్లో తాటి ముంజలు విరివిగా అమ్ముడవుతూ ప్రజల నుంచి మంచి ఆదరణ పొందుతున్నాయి. ఉదయం నుంచే వ్యాపారులు ముంజలను విక్రయానికి సిద్ధం చేస్తుండగా, వినియోగదారులు వాటిని కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నారు.**





**బనగానపల్లె ఏప్రిల్ 5 ప్రభాతవార్త:**
పాణ్యం మండలం ఆలమూరు గ్రామ తాటివనాల నుంచి, అలాగే మండల పరిధిలోని మద్దిలేటి స్వామి తాటివనం నుంచి అధికంగా తాటి ముంజలను సేకరించి పట్టణానికి సరఫరా చేస్తున్నారు. అదనంగా ఇతర ప్రాంతాల నుంచి కూడా ముంజలు తీసుకువస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం సరఫరా ప్రారంభమై మధ్యాహ్నానికి ఎక్కువ స్టాక్ అమ్ముడవుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తాటి ముంజలు సహజంగా లభించే చల్లని ఆహార పదార్థం. తెల్లటి, మృదువైన గుజ్జుతో ఉండే ఈ ముంజలు తియ్యగా, రుచికరంగా ఉండటంతో పాటు వేసవిలో దాహాన్ని తగ్గించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. శరీరానికి తేమను అందించి డీహైడ్రేషన్‌ను నివారించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరచడం, శరీరానికి తక్షణ శక్తిని అందించడం వంటి గుణాలు కూడా వీటిలో ఉన్నాయి. హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ కల్పించడంలో కూడా ఇవి ఉపయుక్తంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో తాటి ముంజలు అందుబాటు ధరల్లో లభిస్తున్నాయి. ఒక్క తాటి ముంజ ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు ఉండగా, మూడు ముంజలు రూ. 30 నుంచి రూ. 40 వరకు విక్రయిస్తున్నారు. గిరాకి పెరుగుతున్న కొద్దీ కొన్ని ప్రాంతాల్లో ధరల్లో స్వల్ప మార్పులు కనిపిస్తున్నాయి. వేసవిలో తాటి ముంజలు తింటే ఎంతో హాయిగా ఉంటుందని వినియోగదారులు చెబుతున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ వీటిని ఆస్వాదిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల వారికి ఈ సీజన్ ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, వ్యాపారులకు మంచి ఆదాయ వనరుగా మారుతోంది. మొత్తంగా, తాటి ముంజలు వేసవిలో సహజ చల్లదనం అందించే ఆరోగ్యకరమైన ఆహారంగా నిలుస్తూ, బనగానపల్లెలో ప్రజల జీవనశైలిలో ముఖ్య భాగంగా మారాయి. రోజురోజుకూ పెరుగుతున్న గిరాకితో ఈ సీజన్‌లో తాటి ముంజల విక్రయాలు మరింత ఊపందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## అమరావతి ప్రజా రాజధాని..!

**: మంత్రి టీజీ భరత్ గుప్తా**

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :**
అమరావతి ప్రజా రాజధాని అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూల్లోని ఆయన నివాసంలో దీపకాంతుల నడుమ జై అమరావతి మన రాజధాని అని రాసి సంబరాలు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించడం ప్రజలందరూ సంతోషించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ప్రజల తరుపున కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇక రాజధానిగా అమరావతిని ఎవ్వరూ కదిలించలేరన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే ఇది సాధ్యమైందని అన్నారు. అమరావతి ప్రపంచంలోనే పేరుగాంచిన రాజధానిగా నిలిచిపోనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్లు జగదీష్ గుప్తా, సంతోష్, ఏపీఐడీసీ డైరెక్టర్ సందీప్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి జూటూరు రవి, లీగల్ సెల్ కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గణేష్ సింగ్, టిడిపి నాయకులు వినోద్ చౌదరి, శ్రీధర్, మల్లికార్జున గౌడ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్లు.. అరెస్ట్..!

**- రూ.1,41,000 నగదు, ఆరు బైకులు స్వాధీనం**
**- 10 మందిపై కేసు నమోదు**



**మంత్రాలయం, ఏప్రిల్ 05, ప్రభాతవార్త;**
అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మంత్రాలయం సీఐ రామాంజులు, మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని సింగరాజనహళ్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై దాడులు చేసి 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ రామాంజులు వివరాలు వెల్లడించారు. కౌతాళం మండలం హాల్వికి చెందిన బసయ్య, పెద్దకడబూరు మండలం జాలవాడికి చెందిన కురువ భీరప్ప, పెద్దతుంబలం గ్రామానికి చెందిన సూర్పరాజు, కోసిగి మండలం బెలగల్ గ్రామానికి చెందిన పెద్దవీరేష్, పెద్దకడబూరు మండలం మేకదోన గ్రామానికి చెందిన ఆలంబాషా, కోసిగి మండలం బెలగల్ గ్రామానికి చెందిన వీరేష్, ఆదోని మండలం పెద్దతుంబలంకు చెందిన గౌస్ మొహిద్దీన్, చిన్నతుంబలంకు చెందిన కె.హనుమేష్, పెద్దకడబూరు మండలం కంబలదిన్నెకు చెందిన బోయ యల్లప్ప, కోసిగి మండలం డి.బెళగల్‌కు చెందిన పెద్ద వీరేష్‌లను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి పేకాట ముక్కలు, రూ.1,41,000 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా పేకాట, మట్కా, క్రికెట్ బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరేష్, సిబ్బంది రాముడు, గురుమూర్తి, ఎం.వీరేష్, భాస్కర్, రఘు, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

## డా.బాబుజగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళీలు..

**: నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య**




**నందికొట్కూరు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:**
స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో భారత ఉప ప్రధాని డా.బాబుజగ్జీవన్‌రాం 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు దేశాభివృద్ధిలో ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన విశేషంగా కృషిచేశారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ముర్తుజావలి, టిడిపి నాయకులు బాస్కర్‌రెడ్డి, జమీల్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రీ సర్వే కొలత..అధికారుల మడత..!

: ఏ భూమిలో చూసినా తప్పిదాలే..
: రీ సర్వేతో కాలయాపన.. నత్త నడకన రీ సర్వేలు..
: రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోని వైనం..
: నెలలు, సంవత్సరాలుగా సరైన రికార్డు ఇవ్వని రెవెన్యూశాఖ..



**కోసిగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వే కొలతలు, అదికారులు మడతలు పెడుతున్నారు..రీ సర్వేతో కాల యాపన చేస్తుండడంతో సమస్యలు తలెత్తుతున్నాయి.. ఎక్కడ చూసినా రీ సర్వేపై ఫిర్యాదులు వస్తున్నాయి.. జిల్లా వ్యాప్తంగా భూముల రీ సర్వే కార క్రమాన్ని పరిశీలిస్తే కొన్ని గ్రామాల మినహా దాదాపు 70 శాతం పైగా ఏ గ్రామంలో చూసినా రీ సర్వేలో చిన్న పార్టీ నుండి పెద్ద పార్టీ తప్పిదాలు దొర్లుతున్నాయి.. భూముల కొలతల్లో మ్యూటేషన్‌లో తప్పిదాలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు..సరైన ప్రణాళిక, పారదర్శకత లేకుండా చేస్తున్న సర్వేతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.. తాతా, ముత్తాతల కాలం నుంచి తమ అదీనంలో ఉన్న పక్కా భూములు అన్‌లైన్‌లో పొందుపరచడంలోనూ, కొలతల విస్తీర్ణంలో చాలా తేడాలు వస్తున్నాయని రైతులు పెద్ద ఎత్తున ఆయా రెవిన్యూ కార్యాలయాల్లో ఫిర్యాదులు చేస్తున్నారు..మరోపక్క ఆన్‌లైన్‌లో పొందుపరచ డంలో పలు సాంకేతిక పరమైన ఇబ్బందులు రావడం ఒకటైతే ప్రక్రియపై ఎక్కడ చూసినా విమర్శలు వస్తున్నాయి.. తమ భూముల కొలతల్లో పట్టాల్లో ఉన్న వాటికి ప్రస్తుతం సర్వే చేసే దానికి చాలా తేడాలు వస్తున్నాయని దీనిని పరిష్కారించాలని రెవిన్యూ అధి కారుల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేస్తునా న్రు.. దీనికి తోడు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమంలోనూ రీ సర్వే కార్యక్రమంలో జరిగిన తప్పిదాలపై రైతులు ఫిర్యాదులు చేస్తున్నారు.. అలాగే ఆర్డీవో, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోనూ, తహశీల్దార్ కార్యాలయాల్లోనూ భూముల రీ సర్వే కార్యక్రమంపై జరుగుతున్న తప్పిదాలు ఇతర అభ్యంతరాలకు సంబందించి రైతుల నుంచి వేలలో అర్జీలు వెల్లువెత్తుతున్నాయి..ప్రధానంగా రీ సర్వేకు సంబందించిన కరెక్షన్ సమస్యలు పరిష్కారం కావడం లేదు.. బాధితులు కార్యాలయాల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతునా న్రు.. **జిల్లాలో రీ సర్వే పట్టాదారు పాస్ పుస్తకాలు సమస్యలపై సర్వే చట్టం బుట్టదాఖలు:–** ఆంధ్రప్రదేశ్ సర్వే సరిహద్దుల చట్టం 1921 ప్రకారం భూముల సర్వే చేపట్టాలి..చట్టంలోని సెక్షన్ 9(1) ప్రకారం భూమిని సర్వే చేస్తున్నట్లు ముందుగా నోటీసు ఇవ్వాలి..సర్వే పూర్తయ్యాక సెక్షన్ 9(2) రైతుల అభ్యంతరాలు తెలుసుకోవాలి.. లేకుంటే సర్వే పూర్తయినట్లు ప్రకటించి 13 నోటిఫికేషన్ ఇవ్వాలి.. చాలా గ్రామాల్లో రైతులకు నోటీసులు ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు.. అభ్యంతరాలు స్వీకరించడం లేదని తెలుస్తోంది.. మరోపక్క ఆధునిక డ్రోన్ రోవర్లతో సర్వే చేస్తున్నామని చెబుతున్నా ఫలితాలు మాత్రం ఆశించిన స్థాయిలో రావడం లేదు.. చెట్లు, భవనాలు, కొండలు ఉన్న ప్రాంతాలలో సర్వేలు తప్పుగా వస్తునన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.. రీ సర్వే చేస్తున్న గ్రామాలలో సాగులో ఉన్న గట్ల ప్రకారం కాకుండా పాత రికార్డుల ఆధారంగా సరిహద్దులు నిర్ణయిస్తున్నారు..దీని వల్ల దశాబ్దాలుగా కలిసిమెలిసి ఉన్న అన న్దమ్ములు, పక్కపక్క రైతులు ఇప్పుడు శత్రువులుగా మారిపోతునా న్రు. అంతేగాక ఒకరి భూమి మరొకరి పేరు మీద ఆన్‌లైన్ అవుతుండడంతో మ్యూటేషన్ ప్రక్రియ ముందుకు సాగడం లేదు..అలాగే ఇంటి పేర్లు, ఆధార్‌నెంబర్లు తప్పుగా నమోదు అవుతుండడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ సరిదిద్దుకోవడానికి నానా తంటాలు పడుతున్నా రెవిన్యూ అధికారులు కానీ, విఆర్‌వోలు గానీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఎక్కువగా విని పిస్తున్నాయి.. మొత్తానికి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈ సర్వే కార్యక్రమం గందరగోళంగా ఉన్నట్లు తెలుస్తోంది.. కోసిగిలాంటి ప్రాంతంలో ఈ రీ సర్వే మరీ దారుణంగా తయ్యారయింది.. సహజంగా ఉన్న భూములను రీ సర్వే ద్వారా తక్కువ చూపి రైతులను వేధిస్తునా న్రు.. ఇందులో భాగంగానే సీపీ.ఈరన్న అనే రైతుకు సంబందించిన పొలంను గతంలో ఉన్న దాని కంటే రీ సర్వే ద్వారా తక్కువగా చూపారు..ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పెడచెవిన పెడుతున్నారని రైతు ఈరన్న వాపోతున్నాడు.. దీంతో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి ఆర్‌ఓఆర్ కేసు కింద ఈయన పొలాన్ని బుక్ చేసారు..అయినా తనకు రావాల్సి న భూమిని కొలత ద్వారా చూపుతారో లేదోనని సీపీ ఈరన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు..

## నీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలం

**హాలహర్వి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్విలో తాగునీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని సీపీఎం మండల కార్యదర్శి కృష్ణ విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడాది క్రితం పాత మంచినీటి ట్యాంకును పడగొట్టారని, కానీ నేటికీ కొత్త ట్యాంకు నిర్మాణానికి అడుగులు పడకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయని, మండలకేంద్రంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ట్యాంకును పడగొట్టిన సమయంలోనే యుద్ధ ప్రాతిపదికన కొత్తది నిర్మిస్తామని అధికారులు హామీ ఇచ్చారని, కానీ ఆ హామీ కాగితాలకే పరిమితమైందని ధ్వజమెత్తారు. ట్యాంకు లేకపోవడంతో ప్రజలు నీటి కోసం కి.ఈ. మేర వెళ్లాల్సి వస్తోందన్నారు. దళితులు, పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొత్త మంచినీటి ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సీపీఎం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

**హాలహర్వి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్వి, బాపురం, చింతకుంట, అర్ధగేరి తదితర గ్రామాల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈస్టర్ వేడుకల సందర్భంగా క్రైస్తవులు ఏసుక్రీస్తు మరణం నుంచి పునరుద్ధానుడై లేచిన సందర్భంగా ఈస్టర్ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని పాస్టర్ బాలరాజు తెలిపారు. ఏసుక్రీస్తు పాపులను రక్షించుటకు సిలువలో మరణించి మూడో రోజున తిరిగి లేచారని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరికీ ఏసుక్రీస్తు ద్వారానే పాప విమోచన కలుగుతుందని ఆయన తెలిపారు. లోక రక్షకుడైన ఏసుక్రీస్తు ఆరాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు ప్రభుదాసు, ఏసన్న, ఆనంద్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలి



**మంత్రాలయం, ఏప్రిల్ 05, ప్రభాతవార్త;** ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని, ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, దయ, కరుణ, జాలి, సాత్వికము, కనికరము వంటి వాటిని అలవర్చుకుని, సన్మార్గంలో ప్రతిఒక్కరూ నడుచుకోవాలని రెవరెండ్ పాస్టర్ దేవదానం పిలుపునిచ్చారు. మంత్రాలయం మండల పరిధిలోని బూదూరు, సుగురు, వగరూరు, మాధవరం, చెట్నపల్లి, తిమ్మాపురం, మాలపల్లి, సింగరాజునహళ్లి, రాంపురం, బసాపురం, నారాయణపురం, మంత్రాలయం, కల్లుదేవకుంట, చిలకలడోన, రచ్చుమర్రి గ్రామాల్లో ఈస్టర్ డే వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే పెద్దలు, పిల్లలు, యువకులు, మహిళలు చర్చిలకు చేరుకుని కీర్తనలు ఆలపించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ మానవ పాప క్షమాపణ నిమిత్తం ఏసుక్రీస్తు సిలువలో మరణించి ప్రాణత్యాగం చేశారన్నారు. మారు మనస్సు పొంది రక్షింపబడాలన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు లారెన్స్, రాయప్ప, అబ్రహం ఈరన్న, కొండయ్య, స్టీవన్, ఈరన్న, దుబ్బన్న, నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



**మంత్రాలయం, ఏప్రిల్ 05, ప్రభాతవార్త;** మండలంలోని మాలపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం బెళగల్ సల్మాన్‌రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మానవ హక్కుల సంఘం ఛైర్మన్, హైకోర్టు అడ్వకేట్ బోడ రాకేష్‌నాయక్, మానవ హక్కుల సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహ దాత బి.చంద్రకళ హాజరై స్థానిక బస్టాండు సర్కిల్ నుంచి ర్యాలీగా వెళ్లి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ చేశారు.వారు మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల కోసం రాజ్యాంగంరాసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని, మాలపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం పెట్టడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో దళితులకు ఏ కష్టం వచ్చినా మనమందరం కలిసికట్టుగా పోరాటం చేద్దామమని వారు పిలుపునిచ్చారు. ఈ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో ఇన్‌చార్జి ముగతి ప్రతాప్, ఎంఈఎఫ్ నాయకులు తిమ్మరాజు, గ్రామ మాజీ సర్పంచ్‌లు సీతారామిరెడ్డి, చావిడి వెంకటేష్, లక్ష్మన్న, చావిడి జయరాం, బీజేపీ శ్రీకృష్ణ, ఎమ్మార్పీఎస్ కోసిగి మండలాధ్యక్షులు సామేల్, జయన్న, హనుమంతు, నరసయ్య, పెద్దకడబూరు అధ్యక్షులు యువరాజు, జంబన్న, సురేష్, కౌతాళం మండల అధ్యక్షులు ఆనంద్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు గిడ్డయ్య, గ్రామ నాయకులు శాంతయ్య, మధు, జతిన్, అంతోని, బజారి, సుధ, ఈరన్న, తిక్కన్న, సామేల్, యోహాను, అబ్రహం, రాజన్న, హరి, పెద్దలు నరసన్న, ప్రకాష్, బాబురావు, ఆనంద్, జీవరత్నం, లివిస్, లూకన్న, ఈరన్న పాల్గొన్నారు.

## చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** చదువుతో సమానంగా విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని సెట్కూరు సీఈవో డాక్టర్ వేణు గోపాల్, టిడిపి రాష్ట్ర నాయకుడు నాగేశ్వర యాదవ్‌లు అన్నారు. ఆదివారం కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బేస్ బాల్ ఎంపిక పోటీలను జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు యాదవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా క్రీడలలో పాల్గొనడం ద్వారా స్నేహభావం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన క్రీడలో సాధన చేసి ఫిట్నెస్ మెరుగుపరుచుకోవాలని సూచించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకున్నప్పుడే భవిష్యత్తులో తాముంచుకున్న క్రీడల్లో రాణిస్తారని సూచించారు. జిల్లా బేస్ బాల్ సంఘం కార్యదర్శి రమణ,సుబ్బయ్య, మణికంత, పుల్లయ్య, కళ్యాణి,రాజేశ్వరి పాల్గొన్నారు.

## మేరునగధీరుడు బాబు జగ్జీవన్ రామ్



**కర్నూలు అర్బన్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** మేరునగధీరుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని, మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర్ బాబు ఆయన సేవలను కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రం చాంద్వా జిల్లాలో జన్మించారని, ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారని మరియు ఉప ప్రధానిగా వ్యవహరించారని సుధాకర్ బాబు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జగ్జీవన్ రామ్ 119 వ జయంతి కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఐదు రోడ్ల సర్కిల్ నందలి జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మాజీ కార్పొరేటర్ ఎం శివానంద్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, డిసిసి మాజీ కార్యదర్శి బి సుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్బ్యు సత్యరాజు, దేవదాసు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతి పాటుపడిన బాబు జగ్జీవన్ రామ్



**కర్నూలు విద్య, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః** అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన బాబు జగ్జీవన్‌రాం దేశానికి గర్వకారణమని సమరసత టోలి సభ్యుడు గోరంట్ల రమణ పేర్కొన్నారు. ఆదివారం విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ఆధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను ఆర్ఎస్ రోడ్డు సర్కిల్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గోరంట్ల రమణ మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప సంస్కర్త అటునటువంటి జగ్జీవన్‌రాం జయంతి జరుపుకోవడం మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ప్రాంత సహా సేవా ప్రముఖ్ అనంత విశ్వప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజులు, సహకార్యదర్శులు గిరిబాబు, నవీన్, రాంబాబు, జిల్లా బజరంగ్‌దళ్ సహ సంయోజక్ తేజ జిల్లా సహ సేవా ప్రముఖ్ బాబురావు, విష్ణు, నారాయణ పాల్గొన్నారు.

## మరణాన్ని జయించిన యేసు



**నంద్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ప్రతినిధిః** యేసే మృతులలో నుండి తిరిగి లేచివుండకపోతే మేం కలిగివున్న విశ్వాసం వేస్ట్. కానీ ఈరోజు మనం కలిగివున్న విశ్వాసం వేస్ట్ కాదు ఎందుకంటే ఆయన మరణించినను మహాగొప్ప శక్తిగలిగిన దేవుడు గనుక మరణానే ఆయన జయించి తిరిగి లేచిన మహాగొప్ప దినం ఈస్టర్ అని రైట్. రెవ. మేకల మణి బాబు పేర్కొన్నారు. ఆదివారం ఈస్టర్ దినాన్ని పురస్కరించుకొని మునగాల సిఎస్ఐ చర్చి క్రైస్తవ సోదరులనుద్దేశించి ప్రసంగిస్తు ప్రపంచ దేశాలన్ని యేసు ప్రభుల వారి పునరుత్థాన దినాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఈస్టర్ సండే ఆరాధన జరుపుకుంటున్న ఒక ప్రత్యేకమైన దినం. యేసుక్రీస్తు ఈలోకం జీవించిన ముప్పై మూడున్నర సంవత్సరాలు శరీరధారిగా ఈలోకంలో జీవించినప్పుడు ఆయన జీవించిన విధానమే యేసుక్రీస్తువారిని ఉన్నత స్థానంలో నిలబెట్టింది. పునరుత్థానం అనేది క్రైస్తవ్యానికి గుండెకాయ అయుపట్టులాందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు ఎస్ జ్ఞానవరం, పి ప్రభుదాసు, డి యేసన్న, డి జయన్న, సంఘ సభ్యులు ఏసుదాసు, అఖిల్, ప్రసన్నకుమార్, భగవత్‌కళ్యాణ్, ప్రేమ్, ఇమ్మానియేల్ పెద్ద ఎత్తున సంఘస్తులు పాల్గొన్నారు.

## హోరాహోరిగా బండలాగుడు పోటీలు

**రుద్రవరం, ఏప్రిల్ 5,ప్రభాతవార్తః** మండల పరిధిలోని చిన్నకంబలూరు గ్రామంలో ఆదివారం వృషభాలకు బండలాగుడు పోటీలు హోరాహోరిగా నిర్వహించారు. ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించారు. ఈపోటీల్లో 6 జతల వృషభాలు పాల్గొన్నాయి. ఈపోటీల్లో పాల్గొన్న వారికి కమిటీ నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. అలాగే సోమవారంరాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి పార్టీ జెండాపై టీడీపీ వ్యతిరేకం



**నందవరం, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః** దేశవ్యాప్తంగా భారతీయ జనతాపార్టీ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిగ్రామంలో ప్రతివీధిలో,ప్రతి వార్డులో మన ఊరు మన జెండా కార్యక్రమానికి బిజెపి పార్టీ శ్రీకారం చుట్టింది.ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు అదేశాల మేరకు నందవరం మండలంలోని బిజెపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి గురురాజరావు ఆదివారం ఉదయం పార్టీ జెండా నిర్మాణం చేపట్టామన్నారు. దీన్ని జీర్ణించుకోలేక ఇక్కడ ఉన్నటువంటి మండల టీడీపీ అధ్యక్షులు కాశీం వలి, సొసైటి చైర్మన్ బిజెపిపై వ్యతిరేక స్వభావంతో మా బిజెపి జెండాను అడ్డుకోవడం జరిగిందన్నారు. దీన్ని బట్టి చూస్తే పేరుకుమాత్రమే కూటమి అని ఏవరికి వారే యమునాతీరని నందవరంలో తీరు కనిపిస్తోందన్నారు. ఈరోజు జెండా కట్టను నిర్మించకుండా పోలీస్‌స్టేషన్‌లో మాపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వెంటనే హైకమాండ్ అదేశాల మేరకు జెండా నిర్మాణం దగ్గర బిజెపి నాయకులు ధర్నాచేస్తు భారత్ మాత్‌కు జై మాతరం వందే మాతరం అంటూ మండలంలోని టీడీపీ నాయకులు దౌర్జన్యం నశించాలని నినాదాలు చేశారు.జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కుమ్మరి పద్మావతి, మండల బిజెపి కన్వీనర్ రాజశేఖర్ స్వామి, ఎమ్మినూరు బిజెపి అధ్యక్షులు దయాసాగర్, బిజెపి సీనియరు నాయకులు లలిత్ జైన్ కురుకుంద తిమ్మప్ప, నరసింహులు, పరుశురాముడు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా బాబుజగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**ఆదోనిటటౌన్, ఏప్రిల్ 05, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలను ఆదివారం వైఎస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి బాబు జగ్జీవన్‌రావు విగ్రహం వద్దకు వెళ్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్సీపీ ఆదోని పట్టణాధ్యక్షుడు బి.దేవా, చలపతి, గంగంగాధర్,, నాగేంద్రలు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రావు బీహార్ రాష్ట్రంలో 1908ల ఏప్రిల్ 5న జన్మించాడన్నారు. ఆయన విద్యాభ్యాసం చేసే రోజుల్లో చదువుతున్న పాఠశాలల్లో రెండు కుండల్లో మంచినీటి పద్ధతి ఉండేదని, ఒక కుండను ఆయన పగలొట్టి అందరూ సమానమేనని, ఒకే కుండలో నీటిని తాగాలని బాబు జగ్జీవన్‌రావు సూచించడం జరిగిందన్నారు. మానవులంతా ఒక్కటే .. ఎందుకు ఈ కుల వివక్ష అని పోరాడడం జరిగిందన్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత స్వాతంత్ర్య సమరంలో పాల్గొనడం జరిగిందని, తరావ్త కేంద్ర మంత్రిగా, రైల్వే రవాణా మంత్రి, కార్మిక ఉపాధి పునరావాసం మంత్రిగా, తొలి కార్మిక ంత్రిగా పని చేశడన్నారు. దాదాపు 50 సంవత్సరలపాటు కేంద్ర మంత్రిగా పని చేసి ఎంపీగా 50 సంవత్సరాలు పూర్తి చేశడన్నారు. నాలుగుసార్లు ఉప ప్రధానిగా పనిచేసి అట్టడుగువర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ టౌన్ సెక్రటరీ ఉచ్చీరప్ప, వీరాంజి, ఈరన్న, చిన్న ఈరన్న, రంగస్వామి, మహాదేవ్, మల్లికార్జున ఆచారి, ఎం.రామాంజనేయులు, జయరాం, పరమేష్, ఎరుకల రమేష్, షేక్షావలి, నరసింహులు,హరి, మణి, వెంకటేష్, ఇర్ఫాన్‌బాషా, మలేకంర గోవిందు, రాజు, కుప్పయ్య పాల్గొన్నారురు.

## ఆత్మకూరు షరాఫ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం. ఏ. రషీద్

**ఆత్మకూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఆత్మకూరు షరాఫ్ మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 32 సంవత్సరాలుగా సేవలందించి మంచితనానికి మారుపేరు పొంది నేడు మరోసారి ఆత్మకూరు షరాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం.ఎ. రషీద్ బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా నేడు ఆత్మకూరు పట్టణంలో కమిటీ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నారు రాజకీయంలో ప్రత్యేక స్థానం దక్కించుకొని పేదరికంలో ఉన్న ప్రజలకు ఆర్థిక స్తోమత ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు అందరి సహకారంతో ప్రజల్లో మంచితనం ప్రేమా అభిమానం ఆప్యాయత చూపిస్తూ 32 సంవత్సరాలుగా ఆత్మకూరు షరాఫ్ మర్చంట్ అసోసియేషన్ లో కీలకంగా క్రమశిక్షణతో కలిగిన అధ్యక్షుడిగా ముందుకు వెళ్తున్నారు నేడు మరోసారి మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం. ఏ.రషీద్ ఎంపిక కావడంపై స్నేహితులు శ్రేయోభిలాషులు అభిమానులు ప్రజలు, మార్చంట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు నాకు ఈ అవకాశం కల్పించిన కమిటీ సభ్యులకు పేరుపేరునా ఎం. ఏ. రషీద్. ప్రత్యేక అభినందనలు తెలియజేశారు



## అమరావతిపై.. అధికార హడావుడి ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వికేంద్రీకరణకు మద్దతు తెలిపే వర్గాలు కూడా బలంగా ఉన్నాయి. పరిపాలనను మూడు రాజధానులుగా విభజించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాన అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పెట్టుబడులు పెరగాలని కోరుకుంటున్నారు. మరోవైపు వికేంద్రీకరణ ద్వారా కొత్త ప్రాంతాల్లో కూడా అభివృద్ధి అవకాశాలు వస్తాయని మరికొందరు వాదిస్తున్నారు. ఉద్యోగులు, ముఖ్యంగా ప్రభుత్వ సిబ్బంది దృష్టిలో ఈ అంశం కీలకం. రాజధాని మార్పుల వల్ల తరలింపులు, కుటుంబాలపై ప్రభావం, పిల్లల విద్య వంటి సమస్యలు ఎదురవుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. ఒకే చోట పరిపాలన ఉండడం సౌకర్యవంతమని కొందరు భావిస్తే, విభజన వల్ల పరిపాలన ప్రజలకు చేరువ అవుతుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. సామాజికంగా కూడా ఈ అంశం ప్రజల మధ్య చర్చలకు దారి తీసింది. ప్రాంతీయ భావాలు, అభివృద్ధి అసమానతలు, రాజకీయ ప్రభావాలు కలిపి ఈ సమస్యను సంక్లిష్టంగా మార్చాయి. సామాజిక మాధ్యమాల్లో కూడా విస్తృతంగా చర్చ జరుగుతోంది. మొత్తంగా, అమరావతి రాజధాని చట్టబద్ధతపై ప్రజల స్పందన ఒకే విధంగా లేకుండా, ప్రాంతాలు, వర్గాలు, ప్రయోజనాల ఆధారంగా విభిన్నంగా వ్యక్తమవుతోంది. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే ముందు ప్రజల అభిప్రాయాలు, చట్టపరమైన అంశాలు, అభివృద్ధి అవసరాలు సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవాల్సి న అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## చే(నేత)ల..రాజకీయం..!

**(మొదటి పేజీ తరువాయి ) : ఎమ్మిగనూరు, మార్చి 5, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యానికి పూర్వమే దివంగత పద్మశ్రీ మాచాని సోమప్ప 1938లో ఎమ్మిగనూరు చేనేత సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం లిమిటెడ్ (రిజిస్ట్రేషన్ నంబరు.వై298)ను స్థాపించారు. నేతన్నలకు జీవనోపాధి కల్పించారు. దేశంలోనే చేనేత వస్త్ర ఉత్పత్తులకు బ్రాండ్‌గా మారింది. దుప్పట్లు (బెడ్‌షీట్లు), తువాళ్లు, లుంగీలు, చేతి రుమాలు, దోమతెరలు, షర్టింగ్ దుస్తులు, ధోతీలు, చీరలు వంటి వివిధ రకాల చేనేత వస్త్ర ఉత్పత్తులతో చేనేతపురిగా ప్రసిద్ది చెందింది. నాడు రెండు వేలకు పైగా చేనేత కార్మికులు వస్త్ర ఉత్పత్తి ద్వారా ఆకలి తీర్చుకున్నారు. మరమగ్గాల విప్లవానికి ఎన్నో చేనేత సంఘాలు కనుమరుగైనా.. ఎమ్మిగనూరు సహకార సంఘం 450 మందికి పైగా నేతన్నలకు ఉపాధి చూపుతోంది. ఈ సొసైటీకి కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, అనంతపురం, విశాఖపట్నం, శ్రీకాకుళం, ఒంగోలు, కాకినాడ, గుంటూరు, తిరుపతి సహా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో 19 ఎమ్మిగనూరు చేనేత విక్రయ దుకాణాలు ఉన్నాయి. 60 మందికి పైగా రెగ్యులర్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారు. సొసైటీకి ఎమ్మిగనూరు ప్రాంతంలో రూ.కోట్లు విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. ఏటా రూ.2.80 కోట్లు లావాదేవీలు (టర్నోవర్) కలిగిన సొసైటీ 202425లో రూ.22 లక్షలకు పైగా ఆదాయం సొంతం చేసుకుంది. లాభాల్లో నడుస్తున్న చేనేత సహకార సంఘానికి చెందిన విక్రయ కేంద్రాలను ఆప్కోలో విలీనం చేయాలనే ప్రతిపాదన తెరపైకి తీసుకురావడంపై చేనేత కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖిరాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ సూచన మేరకు సంఘం సేల్స్ ఎంపోరియంలను (విక్రయ కేంద్రాలు) ఆప్కోలో విలీనం చేయు విషయాలను చర్చించి ఆమోదించు విషయంఖి అంటూ అజెండాలో చేరుస్తూ ఖిసూచిక సంఖ్య: వైడబ్ల్యూసీఎస్/ జీబీ/2026/26బి కింద ఈ నెల 11న సభ్యులకు సర్క్యులర్ జారీ చేశారు. ఎమ్మిగనూరులో చే(నేత)ల రాజకీయం..! ఎమ్మిగనూరు చే(నేత)ల రాజకీయం కొత్త మలుపు తిరుగుతుంది. టీడీపీ ఎమ్మెల్యే, వైసీపీ మాజీ ఎంపీ మధ్య సవాళ్ళ పర్వం గరిష్ట స్థాయికి చేరుతోంది. అదీకూడా.. నియోజకవర్గంలో అత్యంత కీలకమైన చేనేత వర్గాన్ని ప్రభావితం చేసేది కావడం, వంద కోట్లకుపైగా ఆస్తులతో ముడిపడ్డ వ్యవహారం కావడంతో.. మేటర్ ఎట్నుంచి ఎటు వైపు వెళ్లుతుందోనన్న ఉత్కంఠ పెరిగిపోతోంది. ఎమ్మిగనూరు చేనేత సహకార ఉత్పత్తి, విక్రయ సంఘానికి దేశవ్యాప్తంగా వంద కోట్లకు పైబడి ఆస్తులు ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో చేనేత సామాజికవర్గం బలంగా ఉంది. ఈ క్రమంలో టీడీపీ ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి, వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక మధ్య మొదలైన వార్ ఇంట్రస్టింగ్ టర్న్ తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. పద్మశ్రీ మాచాని సోమప్ప ఆధ్వర్యంలో 1938లో ఏర్పాటైంది ఈ సహకార సంఘం. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ సొసైటీ లాభాల్లోనే ఉంది. ఇక్కడ తయారయ్యే చేనేత ఉత్పత్తులకు బాగా డిమాండ్ కూడా ఉంది. అయితే... ఇప్పుడీ చేనేత సొసైటీ దుకాణాలను ఆప్కోలో విలీనం చేయాలన్న ప్రతిపాదనలు కాక రేపుతున్నాయి. దీనికి సంబంధించి బుట్టా రేణుక, జయనాగేశ్వర్‌రెడ్డి మధ్య ఆరోపణలు, సవాళ్ళు ఎమ్మిగనూరులో రాజకీయ వేడిని పెంచుతున్నాయి. చేనేత సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం దుకాణాలలను ఆప్కోలో విలీనం చేయాలంటూ ఏపీ చేనేత, జౌళి శాఖ కమిషనర్ రాసిన లేఖపై చర్చించి నిర్ణయం తీసుకునేందుకు మార్చి 31న సొసైటీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఇక అక్కడి నుంచి తీవ్రత మరింత పెరిగిపోయింది. ఎమ్మిగనూరు సొసైటీకి దేశ వ్యాప్తంగా 16 ఔట్ లెట్స్ ఉన్నాయి. అలాగే భారీ ఆస్తులు కూడా ఉండడంతో కొందరు టీడీపీ నాయకులు సొసైటీ ఆస్తులపై కన్నేశారంటూ చేనేత వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరిగింది. మాజీ ఎంపీ బుట్టా రేణుక కూడా చేనేత సామాజికవర్గానికి చెందిన నాయకురాలే కావడంతో.. ఆ ఆరోపణలకు ప్రాధాన్యం ఇంకా పెరిగింది. ఈ విలీన ప్రతిపాదన మొత్తం ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి కుట్ర అని ఆరోపిస్తున్నారు బుట్టా రేణుక. ఎలాంటి దురుద్దేశ్యాలు లేకుంటే రాత్రికి రాత్రే సొసైటీ సెక్రటరీని ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నిస్తున్నారు ఆమె..? లాభాల్లో ఉన్న సొసైటీని తీసుకెళ్ళి అప్పుల్లో ఉన్న ఆప్కోలో కలిపి ఆ అప్పుల్ని తీరుస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని అంటున్నారు ఆమె. ఎట్టి పరిస్థితుల్లో.. ఆప్కోలో విలీనాన్ని అడ్డుకుంటామని అన్నారు. సొసైటీ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలోనే చేనేత శ్రేణులతో కలిసి కార్యాలయాన్ని ముట్టడించారు బుట్టా రేణుక. అయితే.. అదే సమయంలో కారణం ఏదైనాగానీ... విలీనాన్ని వ్యతిరేకిస్తూ సొసైటీ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. కానీ విషయం అక్కడితో సమసిపోలేదు. సొసైటీ దుకాణాల్ని విలీనం చేసే ప్రయత్నం జరుగుతోందన్న ప్రచారం టీడీపీని చిక్కుల్లో పడేస్తోందని అంటున్నారు. దాన్నుంచి బయటపడటానికా అన్నట్టు ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి బుట్టా రేణుకకు సవాల్ విసిరారు. మార్కెటింగ్ మెర్జర్ ను విలీనం అంటూ తప్పుడు ప్రచారం చేశారని, చేనేత సహకార సంఘం ఆస్తులు మార్చడం లేదా ఆప్కోలో కలపడం, లేదా అమ్మకానికి సంబంధించిన ఏ ఒక్క డాక్యుమెంట్ అయినా చూపగలరా అంటూ ఛాలెంజ్ చేశారాయన. అలాంటి ఆధారాలు చూపితే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని, లేదంటే బుట్టా రేణుక తప్పుకుంటారా అంటూ ప్రశ్నించారు ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డి. చేనేతకు మంచి చేయడానికి ఒక నిర్ణయం తీసుకుంటే... వక్రీకరించారని, వ్యతిరేకించిన సొసైటీ సభ్యులనే ఒప్పించి తాను అనుకున్నది సాధిస్తానని అంటున్నారు జయనాగేశ్వర్‌రెడ్డి. చేనేత సొసైటీ దుకాణాల విలీనం వివాదం అటుంచితే... దానికి సంబంధించి జౌళి శాఖ కమిషనర్ పంపిన లేఖను బయట పెట్టకపోవడం అనుమానాలకు దారి తీస్తోందట. అందులోనూ సొసైటీ సెక్రటరీని రాత్రికి రాత్రే బదిలీ చేయడం పైనా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ప్రజల్లో.

## గొప్ప పరిపాలనాధక్షుడు బాబూ జగ్జీవన్‌రామ్..



**కోసిగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** జీవితమంతా దేశ సేవకు అంకితం చేసి నవ భారత నిర్మాణంలో అవిరళ కృషి చేసిన డా.బాబు జగ్జీవన్‌రామ్ పాత్ర చిరస్మరనీయ మైనదని, ముఖ్యంగా జగ్జీవన్‌రామ్ గొప్ప పరిపాలనాధక్షుడని బాలికల ఉన్నత పాఠశాల పీడీ ఖలీల్ అహ్మద్, రమణకుమార్‌లు అన్నారు..ఆదివారం కోసిగిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో పాఠశాల హెచ్.ఎం. పరిమళదేవి సహకారంతో బాలికలు బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను నిర్వహించారు.. ముందుగా బాబు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో 1908వ సంవత్సరం ఏప్రిల్ 5న జన్మించిన ఈయన తన అసమాన ప్రతిభతో అత్యున్నత పదవులను అందుకున్నారన్నారు..బాబు జగ్జీవన్‌రామ్ గొప్ప జాతీయ నాయకుడని, దేశానికి ఉప ప్రదానిగా పని చేసాడన్నారు.. అంతేకాక ఆయన రైల్వే శాఖ మంత్రిగా పని చేసినప్పుడు రైల్వే బోర్డు ఏర్పాటు చేసారని, నార్త్, ఈస్ట్ ఇండియాని కలుపుతూ రైల్వేలైన్ ఏర్పాటు చేసారన్నారు.. ప్రపంచంలోనే గర్వించదగ్గ గొప్ప నాయకుడని, రాజకీయంగా మహామేదావి డా.బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు..1967-68లో తీసుకు వచ్చిన హరిత విప్లవానికి ఆద్యుడని, అలాంటి మహనీయుడుని స్మరించుకోవడం కోసం జయంతి వేడుకలను నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు..దళిత చైతన్య ఉద్యమాలలో ఆయన ప్రజారంగంలో ప్రవేశించి అంచెలంచెలుగా పై కెదిగి అర్థ శతాబ్దానికి పైగా దేశ వ్యవహారాలలో ప్రధాన పాత్ర పోషించారని, వారు ఏ పదవి చేపట్టినా సమర్థవంతగా నిర్వహించి, ప్రజలకు ఎన్నో సౌకర్యాలు కలగచేస్తూ ఆ పదవికే గౌరవం తీసుకువచ్చాన్నారు..బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దేశంలోని కోట్లాది ప్రజానీకానికి బాబు జగ్జీవన్‌రామ్ ఆదర్శనీయుడని కొనియాడారు.

## అమరావతికి చట్టబద్ధపై టిడిపి నాయకుల సంబరాలు

**చాగలమర్రి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ, రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆళ్లగడ్డ లీలితి భూమా అఖిలప్రియ ఆదేశాలతో శనివారం చాగలమర్రి లో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు ఆధ్వర్యంలో "జై అమరావతి" అంటూ దీపాలు వెలిగించి సంబరాలు నిర్వహించారు. అనంతరం సల్లా నాగరాజు మాట్లాడుతూ అమరావతిని పూర్తిస్థాయి రాజధానిగా ఖరారు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీతో పాటు, కేంద్రంలోని ఉభయ సభలలో పునర్విభజన చట్ట సవరణ చేయడం రాష్ట్ర భవిష్యత్తుకు శుభసూచకమని ఆయన తెలిపారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడంలో విశేష కృషి చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , మరియు మంత్రి నారా లోకేష్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములిచ్చిన అమరావతి అన్నదాతలకు మంత్రి టిడిపి నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చిన్ననాటినుండి విద్యార్థులు మంచి అటవాట్లు అలవరుసుకోవాలి - ఎంఈఓ




పగిడ్యాల, ఏప్రిల్ 5,ప్రభాతవార్త : చిన్ననాటి నుండి విద్యార్థినీ విద్యార్థులు మంచి అలవాట్లు అలవరుచుకోవాలనీ ఎంఈఓ పి.సుభాన్ అన్నారు. స్థానిక ఏపి మోడల్ స్కూల్‌లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వారోత్స వాలలో బాగంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మల్లికార్జున రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి.సుభాన్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల అభివృద్ధి కొరుకు ప్రభుత్వం ప్రత్యేకంగా వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. వాటిని ఉపయోగించుకుని ఆటపాటలలో మెలుకువలు నేర్చుకుని జీవింతో ఇంకా వృద్ధిచెందాలన్నారు. శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం రెండు వుంటేనే పరిపూర్ణఆరోగ్యం వుంటుందన్నారు. సెల్‌ఫోన్ టివీ వీటికి దూరంగా వుండాలన్నారు. చిన్నప్పటి నుండి మంచి నడవడికతోపాటు తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలన్నారు. దైవం కనబడుతాడో లేదోతెలియదు కానీ జన్మనిచ్చిన తల్లిరోజు కనబడుతుంది తల్లిని పూజించాలన్నారు. జన్మఇవ్వాలంటే తల్లి మరోజన్మఎత్తాలనీ, ప్రసవించేటప్పుడు తల్లి వుంటుందోలేదో డాక్టర్లకే అంతుబట్టదనీ ఆలాంటి తల్లిమాటలు వినాలనీ, గురువల పట్ల భయంభక్తిగౌరవం వుండాలన్నారు. ఎంఈఓ -2 యర్రం మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ కళలు బుర్రకథలు, హరికథలు భరతనాట్యం, కూచిపూడి ఎంతో ప్రజాదరణ కలిగిన కళలు నేడు అంతరించి పోతున్నాయ న్నారు.మనకళలను ఇతరదేశస్తులు నేర్చుకొంటున్నా రనీ, అయితే ఇతర దేశస్తుల డిస్కోడ్యాన్సులు క్యాబరే డ్యాన్సులకు అకర్షితు లవుతున్నారన్నారు. అయితే మన సాంప్రదాయాలు కళలను మన విస్మరించరదాదనీ, ఉపాధ్యాయినీ ఉపాధ్యయులు విద్యార్థినీ విద్యార్థులలో దాగివున్న కళలను వెలికితీసి విద్యతోపాటు వాటిని ప్రోత్సహించాలనీ ఎంఈఓ యర్రం మురళీ మోహన్‌రెడ్డి అన్నారు. 8వతరగతి చదువుతున్న అక్షరశ్రీ "ఓంనమశివాయ చద్రకళాధర సహృదయా" అనే గీతానికి అద్భుతంగా నృత్యం చేసి అందరిని ఆయకట్టుకుంది. 'రాను రాను బొంబాయికీ రాను' అనే జానపథ గాయనికి చేసిన విద్యార్థినీల నృతయ అలరించింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓలను ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి, అరీఫ్‌భాష ఆధ్వర్యంలో ఎంఈఓలకు, విద్యాకమిటీ చైర్మెన్ శేఖర్, భూషిగౌడులకు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఈస్టర్ పండుగ మన జీవితాల్లో వెలుగు నింపాలి



నందికొట్కూరు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త: పవిత్రమైన ఈస్టర్ పర్వదినం మనందరి జీవితాలలో వెలుగు నింపాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా స్థానిక మౌంట్ ఒలివ్ తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆయన ప్రసంగిస్తూ ప్రేమ, క్షమ, త్యాగానికి ప్రతీక అయిన యేసుక్రీస్తు పునరుత్థానం మనకు కొత్త ఆశలను కొత్త ఆరంభాలను అంధిస్తుందని ఆయన తెలిపారు.

## తుగ్గలిలో ఘనంగా పునరుత్థాన వేడుకలు



తుగ్గలి,ఏప్రిల్ 5,ప్రభాతవార్త: మండల కేంద్రమైన తుగ్గలి, రాతన గ్రామాలలో ఆదివారం పునరుత్థాన పండుగ (ఈస్టర్) వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోక రక్షకుడైన యేసుక్రీస్తు మరణాన్ని గెలిచి తిరగి లేచిన శుభ సంధర్భాన్ని పురస్కారించుకొని స్థానిక సీయోను ప్రార్ధన మందిరంలో ఫాస్టర్ సువర్ణరావు, ఫాస్టర్ సుధాకర్, సి.ఎస్.ఐ. చర్చి ఫాస్టర్ విజయ్‌కుమార్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముందుగా క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థన మందిరాలకు వెళ్ళారు. మందిరాలలో ఎంతో ఉత్సాహంతో ఆరాధన గీతాలు పాడి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మానవాళీ పాప విముక్తి కోసం యేసుక్రీస్తు కలువరి సిలువలో తనను తాను బలిగా అర్పించుకున్నారని వారు తెలిపారు. క్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, సహనం, ప్రతి ఒక్కరి జీవితంలో అదర్శం కావాలని ఉద్భోదించారు, యేసుక్రీస్తు భోదించిన మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతియుత జీవనం సాగించాలని ఫాస్టర్లు భోదించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## సిపిఐ చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయండి



పత్తికొండ,ఏప్రిల్ 5,ప్రభాతవార్త: ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు సిపిఐ,వ్యవసాయ కార్మీక సంఘం ఆధ్వర్యంలో అనంతపురం నుండి బండ్లపల్లె వరకు చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం.కారన్న, సి.పెద్దయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు చిన్న సన్నకారు రైతులకు అండగా ఉన్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి దాని స్థానంలో ఎలాంటి హాక్కులు లేని వివిజి రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఇప్పటి వరకు హాక్కుగా పొందుతున్న ఉపాది హామీని పేదలు కోల్పోయే పరిస్థితులు దాపరిస్తాయియని, రాష్ట్ర ప్రభుత్వానికి అయితే నేడు అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న దని, అలాగే గతంలో కేంద్రం నుంచి 90 శాతం నిధులు కేటాయిస్తుండగా 10 శాతం మాత్రమే రాష్ట్ర భరించేదని, నేడు రాష్ట్ర ప్రభుత్వం 40శాతం ఖర్చు భరించాల్సి ఉందని వారు తెలిపారు. పాత ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతు చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. రజక వృత్తిదారుల సమైఖ్య ఓబులేషు, శివ పాల్గొన్నారు.

## 7 నుంచి బినిగేరిలో ఆంజనేయస్వామి ఉత్సవాలు

ఆస్పరి,ఏప్రిల్ 5,ప్రభాతవార్త: మండల పరిధిలోని బినిగేరి గ్రామంలో వెలుగొందుతున్న శ్రీఆంజనేయస్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 7 నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ ధర్మకర్త సేతు వాహన్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి తెలిపారు. ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. 7న ఉదయం ఆంజనేయస్వామి ఆలయంలో పూజారి రంగస్వామి స్వామవారికి బిందుసేవా, ఆకులపూజ. పంచామృథాభిషేకం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం ఉత్సవాన్ని నిలబెట్టుట రాత్రి భజన కార్యక్రమం నిర్వహిస్తారు. 8న తెల్లవారుజామున స్వామివారి ప్రభోత్సవానిబ్బ లాగుతారు. స్వామివారికి అభిషేకం పుష్పాలంకరణ, కలశస్థాపన,నవగ్రహా పూజలు,పంచామృతాభిషేకం మహా మంగళహారతి తదితరు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం అ1యిదు గంటలకు స్వామివారి రథోత్సవాన్ని స్వామివారి ఆలయం నుండి నుండి తిక్కతాత ఆలయం వరకు జన సంధోహం మద్య రథోత్సవాన్ని లాగుతారు. రాత్రి స్వామివారి పల్లకిని గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్క భజన పోటీలు నిర్వహిస్తారు, 9న స్వామివారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలే నిర్వహించి వసతంత్సోవం కార్యక్రమాన్ని గ్రామ పురవీధులలో పల్లకి సేవతో ఊరేగిస్తూ చన్నపెద్ద భేదం లేకుండా జరుపుకుంటారు. దీంతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## బండ్లపల్లి పాదయాత్రను జయప్రదం చేయండి



ఆలూరు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త: ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు సిపిఐ,వ్యవసాయ కార్మీక సంఘం ఆధ్వర్యంలో అనంతపురం నుండి బండ్లపల్లె వరకు చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మీక సంఘం వర్కింగ్ ప్రశిడెంట్ భూపేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పాదయాత్ర పోష్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు చిన్న సన్నకారు రైతులకు అండగా ఉన్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి దాని స్థానంలో ఎలాంటి హాక్కులు లేని వివిజి రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఇప్పటి వరకు హాక్కుగా పొందుతున్న ఉపాది హామీని పేదలు కోల్పోయే పరిస్థితులు దాపరిస్తాయియని, రాష్ట్ర ప్రభుత్వానికి అయితే నేడు అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్నదని, అలాగే గతంలో కేంద్రం నుంచి 90 శాతం నిధులు కేటాయిస్తుండగా 10 శాతం మాత్రమే రాష్ట్ర భరించేదని, నేడు రాష్ట్ర ప్రభుత్వం 40శాతం ఖర్చు భరించాల్సి ఉందని ఆయన తెలిపారు. పాత ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతు చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. రైతు సంఘం నాయకులు వి.చంద్రకాంత్‌రెడ్డి, శివరామిరెడ్డి, బి.శ్రీరాములు, సిపిఐ ఆలూరు పట్టణ కార్యదర్శి సిద్దలింగ, ఏఐటియుసీ నాయకులు శివ, రాముడు పాల్గొన్నారు.

## పునరుత్థానం ఒక అద్భుతం అంతిమ సాక్ష్యం



చాగలమర్రి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : యేసుక్రీస్తు చనిపోయి మూడవరోజు ఆదివారమున తిరిగి లేచి సర్వ మానవాళిని మరణము నుండి విడిపించాడు. పునరుత్థానం ఒక అద్భుతం, అంతిమ సాక్ష్యంమని, మరణాన్ని జేయించిన ఆ మృత్యుంజయుడు యేసుక్రీస్తు ప్రభువని విశ్వసించిన వారికి నిత్యజీవము, మోక్షమును ప్రసాదించాడు అని పెద్ద భోదనం పరిశుద్ధ స్టీఫన్ సీఎస్ఐ చర్చ్ పాస్టర్ రెవరెండ్ చెంచుల రవీంద్రనాథ్ అన్నారు. అనంతరం తెల్లవారుజామున మహిళలు గుడిలో ప్రత్యేక ఆరాధనలతో "లేచినాడురా సమాధి గెలిచినాడు రా అనే గీతాలాపనలు తో చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం పునరుత్థానము యేసుక్రీస్తు తిరిగి లేచి సర్వ మానవాళి రక్షణ కోసం గొప్ప పర్వ దినమే యేసు క్రీస్తు ప్రభువు యొక్క పునరుత్థానము( ఆదివారం) ప్రత్యేక ప్రార్థన తెల్లవారుజాము నుండి నిర్వహించారు. ఈ సందర్భంగా గొప్ప సందేశం పునరుత్థానం ద్వారా ప్రజలందరికీ ధైర్యము శ్వాసము నిరీక్షణ కలిగించబడింది సమాధాన సువార్త ప్రపంచమంతా చాటించబడింది ప్రపంచమంతా క్రీస్తు ప్రేమలో వెలుగొందడం దేవు నికి కొరకు మహిమ కరముగా జీవించాలన్నదే ఈ దిన ప్రాముఖ్యత అన్నారు. మండలంలోని చాగలమర్రి, ముత్యాలపాడు మద్దూరు, డీనరీలలోని డినరీ చైర్మన్లు రెవరెండ్ నందం ఐజక్, నంద్యాల డయాసిస్ ట్రెజరర్, జీవి చంద్రశేఖర్, గాలిపోతూ సంపత్ సౌందర్య రాజ్, రెవరెండ్ కిషోర్, రెవరెండ్ విద్యాకర్, ఆర్.సి.యం చర్చి ఫాదర్ రెవరెండ్ ఫెర్నాండెజ్, మార్తోమా చర్చి ఫాదర్ ఏబిన్, ఇతర ప్రైవేట్ డినామినేషన్ల చర్చి సంఘ పెద్దలు, క్రైస్తవ సంఘస్తులు,మహిళలు యువకులుపాల్గొన్నారు. యువకులు ఏసుక్రీస్తు మరణాన్ని పొంది తిరిగి లేచినారు అనే సంతోషంతో, ఘనంగా వసంతోత్సవాన్ని నిర్వహించారు.

## డా.బాబుజగ్జీవన్‌రామ్ కు ఘన నివాళీలు



వెలుగోడు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మాజీ ఉప ప్రదాని డా.బాబుజగ్జీవన్‌రామ్ 119 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి సుంకన్న, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఖలీల్ ఖాన్, సొసైటి చైర్మన్ మల్లా శంకర్‌రెడ్డి, ఖాదర్‌వలి,సోమన్న జేబీవుల స్వర్గీయ ఉప ప్రదాని డా.బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## పగిడ్యాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



పగిడ్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆదివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మండల ప్రజాపరిషత్ పరిపాలనా అధికారి నాగేంద్రకుమార్ పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ కేంద్రంలో కమ్యూనికేషన్స్ రవాణా, రైల్వే, రక్షణ, వ్యవసాయ ,నీటిపారుదల శాఖ మొదలగు కీలకశాఖలను నిర్వహించారు. అదేవిధంగా దేశ ఉపప్రధానమంత్రిగా సుదీర్ఘకాలం పార్లమెంటు సభ్యులుగా పనిచేసిన ఆయన పార్లమెంటరీ సేవారికార్డు సాధించారనీ, బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ పరిపాలన అధికారి నాగేంద్రకుమార్ తోపాటు సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : భారత ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను స్థానిక తహాశీల్థార్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.డిప్యూటీ తహాశీల్దార్ నాగన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా బాబు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి నాగన్న పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాభివ ృద్దిలో, ముఖ్యంగా అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్‌రామ్ చేసి క ృషి అనన్య సామాన్యమని కొనియాడారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో సుదీర్ఘకాలం పాటు వివిధ శాఖల మంత్రిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. విఆర్ఓ బాలక ృష్ణ, సర్వేయర్ సుధాకర్ పాల్గొన్నారు.

## సంతోషగానాలతో ఈస్టరు వేడుకలు



నంద్యాల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ప్రతినిధి : సంతోష గానాలతో ఈస్టరు వేడుకల జిల్లా వ్యాప్తంగా అన్ని చర్చిల్లో ఘనంగా నిర్వహించారు. క్రైవస్తవ సోదరులు 40 రోజుల పాగు ఉపవాసదీక్షల అనంతరము నేటితెల్లవారు జామున క్రీస్తు పునరుతానుడై సమాదినుండి తింరిగ లేచిన సందర్భముగా మాలాదరణ చేసిన క్రైస్వత సోదరులు సంతోషగానాలో దీక్షలను విరమించారు. తెల్లవారుజామున 3గంటలకు ఏసు క్రీస్తు సమాదిన జయించి తిరగ లేచాడంటూ సంతోషముతో కీర్తలతో స్థుతిగానాలు చేస్తు సంబరాలు జరుపుకున్నారు. ఏసు క్రీస్తు శిలువపై గార్చిన రక్తమంటు వసంతము చల్లుకున్నారు. కీస్తు శిలువ మ్రానిపై కార్చిన రక్తంతో పాపాపరిహారము లబించిందని ఒకరినోకరు వసంతముగా చల్లుకున్నారు.అలాగే అయన మోసిన శిలువకు నిర్శముగా క్రైస్తవ సోదరుల ప్రతిఇంటికి శిలువను ఎత్తుకుని స్థుగానము చేస్తు వచ్చారు. ఉదయం 11గంటల నుండి అన్ని చర్చిల యందు భక్తిశ్రద్దలతో ప్రార్ధనలు చేశారు. అన్ని చర్చిల యందు ఫాదర్లు కీస్తు సందేశమును అందించారు. అనంతరము సాయంత్రము అన్ని చర్చిల అవరణముతో పాతకాలం నాటి క్రీడా పోటీలు నిర్వహించి విజయం సాదించిన వారికి క్రీస్తు పేరిట బహుమతులను అందించారు. ఈపోటీల్లో పాల్గొనేందుకు గ్రామీణ ప్రాంతల్లో పురుషులు, ప్రీలు అనే తేడా లేకుండా ఎంతో ఉత్సాహముతో పాల్గొన్నారు.

## శిల్పాకుటుంబమును విమర్శిస్తే సహించం..



నంద్యాల, ఏప్రిల్ 5,ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాలలో శిల్పాకుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదని మాజీ మున్సుపల్ చైర్మన్ మాబున్నీసా అన్నారు. అదివారము వారు వైసిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డు టిడిపి కార్యాలయాని స్థలాన్ని కేటాయించడముపై నంద్యాలో పెద్ద చర్చజరుగుతుందన్నారు. రైతుల కోసం కేటాయించిన భూమిని నామమాత్రపు దరకే లీజుకు తీసుకోవడముపై వైసిపి నేతులు మండిపడ్డారు.శిల్పా కుటుంబంపై టిడిపి నాయకులు చేస్తున్న వ్యక్తిగత విమర్శలు తీవ్రంగా ఖండిస్తు అబివృద్దిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో రసూల్, అజాద్ అనీల్ అమృతరాజు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నదానం.. పండ్లు పంపిణీ..



వెల్దుర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్వయంప్రభ మేడం మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆదివారం హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో డబ్బులు సంపాదన కోసం మనిషి తన నిజమైన సంపదలైన దయ, కరుణ, మానవత్వం, ప్రేమ లను కోల్పోతున్నాడని అందుకే దైవ కృప కటాక్షాలకు దూరమై జీవితంలో అనేక రోగాలను, భాధలను, దురలవాట్లను, అసంతృప్తిని కొని తెచ్చుకొని దుఃఖభరితుడై పోతున్నడని అందరూ మానవత్వం తో సాటి వారికి చేతనైన సేవా చెయ్యాలని, ప్రకృతిని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు హరి సింహ నాయుడు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



వెల్దుర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : సామాజిక న్యాయం, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తొలి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ అసమాన పోరాటం చేశారని కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రెడ్డి పోగు భాస్కర్ కొనియాడారు. స్థానిక వెల్దుర్తి మండల ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు నాయకంటి గిడ్డయ్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ రక్షణ, వ్యవసాయ, కార్మిక శాఖల మంత్రిగా, భారత ఉప ప్రధానిగా కీలక బాధ్యతల్లో కొనసాగిన జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్యానంతర స్వయంపాలనలో దేశప్రగతిలో పాలుపంచుకున్న గొప్పవ్యక్తి అని కీర్తించారు. ఆయన దళిత, బహుజన వర్గాలకు ఆర్థిక, రాజకీయాల్లో సామాజిక న్యాయం దక్కినప్పుడే బాబూ జగ్జీవన్‌రామ్‌కు మనం అర్పించే ఘన నివాళి అని అలాగే భారత రత్నా ఇవ్వాలని పునరుద్ఘాటించారు.జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల సీనియర్ నాయకులు మోసపోగు బజార్ న్న మాదిగ . కావూరి మోష మాదిగ. జగ్గుల బజారు మాదిగ. సూరి.పశువుల సిద్దయ్య. వెంకటేశ్వర్లు. సతీషు. జగన్ పాల్గొన్నారు.

## దళితుల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్



ప్యాపిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : దళితుల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్ అని అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ఆర్ సి. మద్దిలేటి, ఏపీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రంగన్న అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం బాబు జగజీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ దేశానికి తొలి ఉప ప్రధానమంత్రిగా బాబు జగజీవన్ రామ్ పని చేశారని పేర్కొన్నారు. బాబు జగజీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యదర్శి మహేంద్ర, రామ్మూర్తి, శేఖర్, జాయింట్ సెక్రెటరీ చిన్న బాలరంగన్న, చిట్టిబాబు ఓబులేసు, సిహెచ్ బాల రంగన్న, ఎం ఓబులేసు, నాగేంద్ర, గిరి సాయి ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి ప్రశాంతంగా జీవించండి

- దేవనకొండ సీఐ వేణుగోపాల్



దేవనకొండ, ఏప్రిల్ 05, ప్రభాతవార్త; రౌడీ షీటర్లు నేర ప్రవృత్తికి స్వస్తి పలికి ప్రశాంతంగా జీవించాలని దేవనకొండ సీఐ వేణుగోపాల్ ఆదేశించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్‌స్టేషన్‌లలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం దేవనకొండ పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్లపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారని చెప్పారు.

## మరణపు ముల్లును విరిచిన దేవుడు క్రీస్తు



ఆదోనిలీగల్, ఏప్రిల్ 05, ప్రభాతవార్త; మరణపు ముల్లును విరిచిన దేవుడు క్రీస్తు అని రెవరెండ్ ఫాదర్ జి.ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదోని పట్టణంలోని ఆర్.సి.ఎం. చర్చి, మండిగిరి బాలయేసు చర్చిలలో ఆదివారం ఘనంగా ఈస్టర్ పండగ వేడుకలు నిర్వహించారు. విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ జి.ప్రవీణ్ ఆధ్వర్యంలో క్రీస్తు పునరుత్థాన పండగ వేడుకలను ఘనంగా చేపట్టారు. ప్రపంచ మానవాళి పాప విముక్తి, రక్షణ కోసం దైవ కుమారుడు చేయని నేరానికి శిక్షను అనుభవించి, మరణించి సమాధిలో ఉంచబడి తిరిగి మూడోరోజు సజీవుడిగా తండ్రి దేవుని వద్దకు వెళ్లడం జరిగిందన్నారు. మరణపు ముల్లును విరిచిన దేవుడు క్రీస్తు ప్రభువు అని తెలియజేశారు. విచారణ సహాయక గురువు విన్సెంట్, కన్యస్త్రీలు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు కనీస వేతనం పెంచాలి



ఆదోనిలీగల్, ఏప్రిల్ 05, ప్రభాతవార్త; రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు కనీస వేతనం పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదోని సీఐటీయూ కార్యాలయంలో వీఆర్ఏల సమావేశం ఎ.రాజ్‌కుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐటీయూ రాష్ట్ర మహాసబలు ఈనెల 17, 18, 19వ తేదీల్లో నంద్యాల పట్టణంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సేవకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలను పరిష్కరిస్తామని గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు. గ్రామ సేవకులకు కనీసం నెలకు రూ.26 వేలు వేతనం అందించాలన్నారు. వీఆర్ఏలకు అదనపు డ్యూటీలను వేయరాదని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. వీఆర్ఏల సంఘం నాయకులు, మండలాధ్యక్షులు ఆలూరు అశోక్, హాలహర్వి బసవరాజు, చిప్పగిరి చంద్ర, పెద్దకడబూరు ఇమావతి, కౌతాళం రంగన్న, హొళగుంద మల్లయ్య పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలి



దేవనకొండ, ఏప్రిల్ 05, ప్రభాతవార్త; గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పనులను ఎక్కడా కల్పించడం లేదని, వెంటనే ఉపాధి పనులను కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తెర్నెకల్ గ్రామంలో కామ్రేడ్ ఈశ్వరరెడ్డి భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఐదో మండల మహాసభను వీరేంద్రనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీరశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో లక్షకు పైగా కూలీలు పని చేయాల్సి ఉండగా, జిల్లావ్యాప్తంగా కూలీల హాజరు పది వేలకు మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నిందన్నారు. ఇప్పటికైనా సక్రమంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి కూలీలకు సకాలంలో పనులు కల్పించి వేతనాలు అందించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మహబూబ్‌బాషా, సీఐటీయూ నాయకులు అశోక్, బజారి, దొడ్డప్ప, పరమేష్, రాముడు, సుంకన్న, రామాంజనేయులు, వీరప్ప, రంగన్న, లాలు, వెంకటేష్, ఈరప్ప పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



హొళగుంద, ఏప్రిల్ 05, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుందలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్తగా దేశానికి సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్, టీడీపీ యువ నాయకుడు ఈబీజీ లక్ష్మీనారాయణగౌడ్‌లు కలిసి ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేకు కట్ చేశారు. గోవింద్‌గౌడ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ సామాజిక సమానత్వం కోసం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు అపారమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



హొళగుంద, ఏప్రిల్ 05, ప్రభాతవార్త; స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను హొళగుందలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలాజీ పెట్రోలియం వద్ద ప్రజా నాయకుడు చిన్నహ్యాట శేషగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శేషగిరి మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ దళిత సమాజానికి అంకితభావంతో సేవలు అందించాడన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం దేశానికే ఆదర్శమని, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా ఆయన నిలిచిన ధైర్యం యువతకు ప్రేరణగా నిలవాలని తెలిపారు. ఆయన కేంద్ర మంత్రి హోదాలో, ఉప ప్రధాని హోదాలో దేశానికి ఎనలేని సేవలు అందించాడన్నారు. ప్రతిఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.సీనియర్ జర్నలిస్ట్ హెచ్.చలపతి, చిన్నహ్యాట నాగరాజు, యల్లప్ప(రిపోర్టర్), టీడీపీ నాయకులు కోనేరు దుర్గప్ప, మల్లికార్జున, లెజెండ్ సురేష్, దళిత నాయకుడు రాళ్లకొట్టే నాగరాజు, మాల మహానాడు నాయకులు పామన్న, యువ నాయకులు వరాల మల్లయ్య, మూర్తింజియా, జనసేన మండల కన్వీనర్ వరాల వీరేష్, హనుమంతు (జార్జ్), శివరాజ్, హరుణ్‌కుమార్, కొమ్ము అనిల్, మూర్తి, వరాల శేఖర్, మార్లమడికి భాస్కర్, ఉచ్చీరప్ప, ఎర్రిస్వామి, గోవిందురాజు, రమేష్, గంగ, బట్రాల్లి దేవేంద్ర పాల్గొన్నారు.

## హొళగుంద సాయిబన్న దాదా ఉరుసులో గంధం ఊరేగింపు



హొళగుంద, ఏప్రిల్ 05, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుందలో సాయిబన్న దాదా ఉరుసు ఉత్సవాలు ఈసారి అపూర్వ భక్తి ఉత్సాహంతో వైభవంగా నిర్వహించారు. స్థానికులతో పాటు కర్ణాటక సరిహద్దు గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి ఉత్సవాలకు విశేష శోభను తీసుకొచ్చారు. ఉత్సవాల్లో ముఖ్యమైన ఘట్టమైన గంధం ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శనివారం అర్ధరాత్రి సాంప్రదాయబద్ధంగా మేలుమరే వంశీకుల మంచద మనే నుంచి గుర్రంపై గంధాన్ని తీసుకొచ్చి పురవీధుల్లో మేళతాళాల నడుమ ఘనంగా ఊరేగించారు. ఈ ఊరేగింపులో భక్తులు అగ్గి కాగడాలు తిప్పడం, కర్రల విన్యాసాలు చేయడం, శరీర బలాన్ని ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులను ముగ్ధులను చేశారు. ప్రత్యేకంగా బెల్లం వీరన్న గారి ఓలెప్ప 150 కేజీల ఇసుక బస్తాను ఎత్తగా, గూళ్యం రఫిక్ 145 కేజీల బస్తాను ఎత్తి తన ప్రతిభను చాటాడు. ఈ విన్యాసాలను చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గంధం దర్గాకు చేరుకున్న అనంతరం భక్తులు ఫాతేహాల్ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి భజన కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వెల్దుర్తిలో ఘనంగా ఈస్టర్ డే వేడుకలు



వెల్దుర్తి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలో ఈస్టర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన చర్చిల నుంచి క్రైస్తవ సోదర, సోదరీమణులు, చిన్నారులు ఆరాధన చేస్తూ వీరన్నగట్టు కొండపై ఉన్న శిలువ వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదేవిధంగా చర్చిలలో ప్రార్థనలు చేశారు. బైబిల్ పఠనం చేసిన పాస్టర్లు అందులోని సూక్తులను వివరించారు.పట్టణ పురవీధుల్లో ఆరాధన చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఏసుక్రీస్తు గురించి వివరించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవ సోదరులు ఈస్టర్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## భక్తుడికి బంగారు ఉంగరం అప్పగింత



మహానంది, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః శ్రీకామేశ్వరీదేవి సమేత మహానందీశ్వరస్వామి వారి దర్శనార్థమై వచ్చి కోనేరులో జారవిడచుకున్న బంగారు ఉంగరానిన దేవస్థానం ఉద్యోగులు భక్తుడికి అప్పగించారు. ఆదివారం ప్రకాశం జిల్లా బేస్తవారిపేటకు చెందిన నాగరాజు అనే భక్తుడు మహానందికి వచ్చారు. కోనేరులో స్నానం చేస్తుండగా మూడు గ్రాముల బంగారు ఉంగరం జారీ నీటిలో పడిపోయింది. గుర్తించిన భక్తుడు అక్కడే విధుల్లో ఉన్న హోంగార్డు శరత్ నాయక్‌కు విషయం తెలపడంతో శానిటేషన్ సిబ్బంది మూగన్నతో వెతికించి టెంపుల్ సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భక్తుడికి అప్పగించారు. భక్తుడు దేవస్థానం ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్..

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కర్నూలు ఠాగూర్ నగర్ లోని డోన్ రహదారిలో నూతనంగా ఆధునిక సౌకర్యాలతో నెలకొల్పిన జయ రామ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మాజీ మంత్రి టీజీ వెంకటేష్ మాజీ ఎమ్మెల్యేలు శిల్ప చక్రపాణి రెడ్డి, శిల్ప రవి కిషోర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ఆసుపత్రి ఎండి డాక్టర్ కే చంద్రమోళీ రెడ్డితో కలిసి ఆసుపత్రిలో వైద్య సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కర్నూలు ఎంతో పేరున్న ప్రాంతమని, రాష్ట్ర అభివృద్ధిలో కర్నూలు సేవలు ఎనలేనివని కొనియాడారు. కర్నూలు ప్రభుత్వ



సర్వజన వైద్యశాల ఏపీతోపాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల పేద ప్రజలకు ఎన్నో ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంతంలో అత్యాధునిక సౌకర్యాలతో జయరామ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను స్వయాన ఫిజీషియన్ అయినా డాక్టర్ కె చంద్రమోళి రెడ్డి ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఏ జబ్బు వచ్చినా మొదటగా వెళ్ళేది ఫిజీషియన్ దగ్గరికెనన్నారు. ఫిజీషియన్ల వద్ద ఆరోగ్య సలహాలు తీసుకొని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఆస్పత్రి ఎండి డాక్టర్ కే చంద్రమోళి రెడ్డి మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కే శివ శంకర్ రెడ్డి, డాక్టర్ కె అరవింద లు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ ప్రశిక్షణ కార్యక్రమం విజయ వంతం

**: కార్యకర్తే పార్టీకి పునాది: ఎమ్మెల్యే**

**ఆదోని ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ లో కార్యకర్తలే పునాదు లనీ బీజేపీ ఎమ్మెల్యే డా. పార్థసారధి అన్నారు. ఆదివారం ఆదోని పట్టణంలో వివిధ స్థలాల్లో బీజేపీ పార్టీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ పార్టీ లో ప్రతి 3 సంవత్సరాల కు ఒకసారి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు వారి సైద్ధాంతిక




పునాదిని బలోపేతం చేయడానికి, గ్రామస్థాయిలో పార్టీని విస్తరించడానికి మరియు అంత్యోదయ సిద్ధాంతం, సమగ్ర మానవతా భావన, మరియు సేవా తత్వాన్ని బోధించడానికి ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో దేశం లో అన్ని రాష్ట్రాల్లో నిర్వహించబడుతున్న ఒక ముఖ్యమైన శిక్షణా కార్యక్రమని తెలియజేసారు. అదే విధంగా ఒక్కో కాలంశాన్ని ఒక్కరు చర్చించారు అందులో ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకర్త అంకె శ్రీనివాసులు, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యకర్త శేషా రెడ్డి, నాగరాజు గౌడ్ ,ఉపేంద్ర కుమార్,లోకేష్ కుమార్,మాలేకర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు కురువ వేణుగోపాల్, ఉషా రాజు, నాగార్జున, వాల్మీకి మహాదేవ్, భాష ఆధ్వర్యంలో జరిగింది.

# దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయుడు..



**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కర్నూలు వైఎస్ఆర్సీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ రోడ్డు లోని బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మరియు కర్నూల్ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మరియు స్టేట్ మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయుల త్యాగఫలంతో ప్రస్తుతం ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. కేంద్ర మంత్రిగా విద్య వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుల తోపాటు దళితుల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# శ్రీ చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి 50,116 విరాళం



**బనగానపల్లె, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి ఆలయ అభివృద్ధి నిమిత్తం నెల్లూరు నివాసితులు కర్నాటి కుటుంబ సభ్యులు రూ50,116 విరాళం అందజేశారు. మరణించిన కర్నాటి పిచ్చయ్య గారి ధర్మపత్నీ కర్నాటి రమణమ్మ గారి కుమారుడు హరి ప్రసాద్, ఆయన ధర్మపత్నీ హరితాకృష్ణతో పాటు కుటుంబ సభ్యులు ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# శ్రీ రంగనాథుని సన్నిదిలో సిబిఐ కోర్టు న్యాయమూర్తి



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** సిబిఐ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ శోభారాణి ఆదివారం శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆమెకు దేవాదాయ శాఖ ఈఓ సాయిక్రృష్ణ, అర్చకులు సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. గణపతి పూజ అనంతరం శ్రీ స్వామి, అమ్మ వారి పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈఓ స్వామి వారి ప్రసాదం, అమ్మ వారి పట్టు వస్త్రాలను న్యాయమూర్తికి సమర్పించారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

**నందికొట్కూరు,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీశ్రీ చౌడేశ్వరీదేవి ఆలయం ఎదురుగా ఆర్యవైశ సంఘం(ఆవోపా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం మరియు మజ్జిగ పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో సి.ఐ. మాట్లాడుతు ఎండలు విపరీతంగా ఉన్నాయని ఇలాంటి సమయంలో మంచినీటి చలివేంద్రాలు ఎంతో అవసరమని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఆర్యవైశ్య సంఘం వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం హార్షణీయమని సి.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీమిశెట్టి జయరామకృష్ణ, ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షులు వీరబొమ్మ నాగసత్యనారాయణ, ఆవోపా అధ్యక్షులు కల్కి శ్రీనువాసులు, బచ్చు శ్రీనువాసులు, వీరబొమ్మ శ్రీనువాసులు, గ్రందే కృష్ణమూర్తి, ఆలువాల గురుమూర్తి, సర్విశెట్టి పార్థసారధి, బలుసా నాగరాజు, మిత్ర ఒఫాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యువత బాబు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**నంద్యాల, ఏప్రిల్ 5,ప్రభాతవార్తప్రతినిధి :** దేశనిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మమానేత డాక్టరు బాబుజగ్జీవన్‌రామ్ అశయాలు ప్రి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర న్యాయ,మైనార్టి సంక్షేమ శాఖ మంత్రియన్‌యండి ఫరూక్ అన్నారు. అదివారము నంద్యాల పట్టణంలోని అర్టిసి బస్టాండు సమీపములో ఉన్న విక్టోరియా రీడింగు రూమ్ వద్ద డాక్టరు బాబుజగ్గీజవన్‌రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రాజకుమారి ఎయస్‌పి జావలి విగ్రమానికి పుష్పమాలలు అర్పించి ఘన నివాళ్లు అర్పించారు.కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి మంత్రి ఫరూక్ ప్రారంబించారు. ఈకార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడిచింతామణి, మున్సులపన కమీష నరు శేషన్న, జిల్లాఅదికారులు, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు. సందర్భముగా మంత్రి మాట్లాడుతూ సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అయన అశయాలను ప్రతి ఒక్కరు అచరణలోఓ పెట్టాలని పిలుపు నిచ్చారు. పూర్వం సమాజములో ఉన్న అసమానత లను గుర్తు చేసుకుంటూ మానవగౌరవాన్నిఇ కాపాడేందుకు జరిగిన మార్పులు ఎంతో కీలకమని చెప్పారు. ఒకప్పుడు మనుషులే మలమూత్రాలను మోసే పరిస్థితులు ఉండేవని అలాంటి దృశ్యాలు ఎంతో బాద కలిగించేవని గుర్తు చేసుకున్నారు. అప్పటి పరిస్థితుల్లో సామాజిక మార్పులకు శ్రీకారము



చుట్టిన నేతల్లో ఎన్టిరామారావు ఒకరని మత్రి కొనియాడారు,. హైరాబదదు ట్యాంకుబండ్ వద్ద బాబు జగ్గీజీవన్‌రామ్ విగ్రమాన్నిఇ ఏర్పాటు చేయించిన ఘనత అయనదేనిని తెలిపారు.ఎస్సి, వర్గీకరణ రిజర్వేషన్ అంవాలపై సుప్రింకోర్టు తీర్పు నేపద్యములో మాట్లాడుతూ న్యాయవ్యవస్తను గౌరవించాల్సి న బాద్యత అందరిపఏనని అయితే బాదిత వర్గాల మక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టిల నాయకులు కలిసి ప్రజల సమస్యలను ప్రభుత్వందృస్టికి తీసుకుని వెళ్లాలసూచించారు. బాబుజగ్జీవన్‌రామ్ దేవానికి ప్రదానమంత్రి కావల్సి న వ్యక్తి అని కానీ కొన్ని పరిస్తితుల వల్ల అ అవకాశము కోల్పోయారని అబిప్రాయపడ్డారు. రాయలసీయ హర్టికల్చరు హబ్‌గా అబివృద్ది చేసి సుస్థిర వ్యసాయం ద్వారా అర్థికాబివృద్ది పెంచాలని తెలిపారు. హరిత విప్లవానికి బాబు.జగ్గీజవన్‌రామ్ చేసిన సేవలను గుర్తు చేశారు. బారతరత్న కుడిమాండు బాబు జగ్జీవన్‌రామ్ మరియు ఎన్టిరామారావు కు బారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని డిమాండు చేస్తూ ఇందుకు సంబందించి ఉద్యమాన్ని కొనసాగిస్తామని మంత్రి తెలిపారు. రాబోవు రోజుల్లో డాక్టరు బిఅర్ అంబేద్కర్ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.కలెక్టఉ మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రామ్ జీవితము సమాజానికి మార్గదర్శకమని చెప్పారు. అట్టడుగున ఉన్న వర్గాల అభ్యున్నతికి అయన చేసిన కృషి స్పూర్థిదాయకమని యువత అయనను అదర్శకముగా తీసుకుని లక్ష్యసాదన దిశగా ముందుకు సాగాలని సూచించారు సమా.ములో కార్మిక చట్టాలప్రాముఖ్య తను వివరిస్తూ చట్టాల సహాయంతో సాదారణ వ్యక్తి కూడా ఉన్నత స్థాయికి ఎదగవచ్చుని దీనికి బాబుజీ జీవితము గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు.

# కార్యకర్తలకు అండగా.. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**– శబాష్‌పురం రాఘవరెడ్డి**

**తుగ్గలి,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఎల్లప్పుడు వెన్నంటే ఉండి అండగా నిలుస్తున్నారని శబాష్‌పురం వైఎస్సార్సీపి నాయకుడు రాఘవరెడ్డి పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ఆమె నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కేవలం నాయకురాలిగానే కాకుండా కార్యకర్తల పట్ల ఒక కుటుంబ సభ్యురాలిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలతో కలిసి ఆమె అలుపెరగని కృషి



చేస్తున్నరని, పార్టీ శ్రేణుల అభివృద్ధికి ఆమె ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు నేను ఉన్నాను అంటూ భరోసా ఇస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారని తెలిపారు. వైసిపి కార్యకర్తలకు ఏదైన ఆపద కలిగినప్పుడు కార్యకర్తల కుటంబాలను పరామర్శించి వారికి అండగా నిలవడంతో ఆమె ముందుంటారని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త సమస్యను తన సొంత సమస్యగా భావించి పరిష్కారిస్తున్న శ్రీదేవమ్మ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.

# ప్రేమకు ప్రతి రూపం యేసు క్రీస్తు






**ఘనంగా ఈస్టర్ పండుగ**

**కర్నూలు, ఏప్రిల్ 05, ప్రభాతవార్త :** యేసు క్రీస్తు ప్రేమకు ప్రతి రూపం అనీ, ఆయన చేసిన సిలువ త్యాగం మానవాళి విముక్తి కోసం అనీ, మరణించి తిరిగి లేచిన విధానం మానవులను పరలోక రాజ్యానికి వారసులను చేయడానికి అని క్రైస్తవ మత పెద్దలు చర్చిలలో బోధించారు. క్రీస్తు బోధించిన ప్రేమ మార్గాన్ని ప్రతి క్రైస్తవుడు అనుసరించాలని సాటి మనుషుల పట్ల ప్రేమతో మెలగాలని వారు సూచించారు ఈస్టర్ పండుగ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని అన్ని చర్చిలలో ఘనంగా ప్రార్థనలు జరిపారు. కర్నూలు జిల్లాలో తెల్లవారు జామున 4 గంటలకే ఈస్టర్ ప్రత్యేక ఆరాధనల కోసం క్రైస్తవుల సందడి తో నగర వీధులు కిక్కిరిసి పోయాయి. యేసుక్రీస్తు సమాధిని స్త్రీలు మొట్టమొదట వెళ్ళి చూసిన సందర్భాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు తెల్లవారు జామున 4 గంటలకే మందిరాలను చేరుకొని సూర్యోదయ ఆరాధనలో పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని కేథలిక్, సిఎస్ఐ, ఇతరచర్చిలలో పండుగ వాతావరణం బాగా కనిపించింది. స్థానిక ఆర్ ఎస్ కూడలిలోని యెహోవా షమ్మా చర్చిలో ఆర్ ఎలిజిబెత్ భాస్కర్ క్రీస్తు పునరుత్థానం గురించి వివరించారు. చర్చి గాయక బృందం ఈస్టర్ ప్రత్యేక గీతాలను ఆలపించారు. కోల్స్ సెంటీనియల్ తెలుగు బ్యాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ జీవన్ రావు, పాస్టర్ అనిల్ శామ్యూల్ ఈస్టర్ ప్రత్యేక సందేశాన్ని అందించారు. స్టాంటన్ చర్చి లో పాస్టర్లు గంటా సాగర్, విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఈస్టర్ గురించి వివరించారు. సి క్యాంప్ కూడలి లోని ప్రార్థనా మందిరం లో పాస్టర్ సజీవన్ క్రీస్తు మరణ విజయం గురించి బోధించారు. హోరేబు ప్రార్థనా మందిరంలో సంసోనన్న, హోసన్నా మందిరంలో ఫ్రెడ్డి పాల్ యేసుక్రీస్తు పునరుత్థానం గురించి వివరించారు. బిషప్ చర్చి లో ఫాదర్ గోరంట్ల జ్ఞాన్వేషు ఈస్టర్ ఆరాధన లో పాల్గొని దైవ సందేశం అందించారు. స్థానిక సీ ఎస్ ఐ చర్చిలో బిషప్ సంతోష్ కుమార్ ఈస్టర్ ఆరాధనలో పాల్గొని క్రీస్తు పునరుత్థానం గురించి బోధించారు. ఈస్టర్ సందర్భంగా ప్రతి ప్రార్థనా మందిరంలో ప్రత్యేక గాయక బృందాలు సంగీతంతో కూడిన భక్తి గీతాలను ఆలపించారు.

# జిల్లా కలెక్టర్ అదేశాలు - స్పెషల్ అఫీసర్ అకస్మిక తనిఖీ

- రుద్రవరం ప్రాధమిక ఆరోగ్యకేంద్ర పనితీరుపై ప్రజాభిప్రాయసేకరణ
- కలెక్టర్ కార్యాలయానికి నివేదిక సమర్పించిన మండల ప్రత్యేక అధికారి

**రుద్రవరం,, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల పనితీరుపై ప్రత్యేక దృష్టిసారించారు. గ్రామ ప్రంచాయితీలకు కొత్తగా నియమితులైన ప్రత్యేక అధికారులను అయామండలాల్లోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలను అకస్మికంగా తనిఖీచేయాలని అదేశాలు జారీచేశారు. తనిఖీచేసి వాటి పూర్తినివేదికలు జిల్లా కార్యాలయానికి పంపాలని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా రుద్రవరం మండలానికి ప్రత్యేక అధికారిగా నియమితులైన రహిమాన్ వ్యవసాయ మార్కెట్ అసిస్టెంట్ డైరెక్టర్ స్థానిక మండల ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని అకస్మికంగా తనిఖీచేశారు. ఇందులో ప్రజలకు అందుతున్న ఆరోగ్యసేవలు వైద్యాధికారులు సిబ్బంది పనితీరుపై ప్రజాభిప్రాయసేకరణ చేశారు. ఈసందర్భంగా మండల ప్రత్యేక అధికారి రహిమాన్ మాట్లాడుతూ మండల ప్రాధమిక ఆరోగ్యకేంద్రం తనిఖీచేయడంజరిగిందన్నారు. అందులోని దస్త్రాలు సిబ్బంది పనితీరుపై ప్రజలతో వివరాలు అడిగితెలుసుకున్నారు. తదనంతరం మండల కేంద్రంలోని ప్రజలతో మమేకమై ప్రాధమిక ఆరోగ్యకేంద్ర సేవలు సిబ్బంది అధికారులు వైద్యులు ఎలా సేవలు చేస్తున్నారు ప్రజలతో ఎలా ప్రవర్తిస్తున్నారు ప్రజలను అడిగినట్లు తెలిపారు. సుమారు 20 గ్రామస్థులతో వివరాలు అడగ్గా సుమారు 16 మంది మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రసేవలు సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారన్నారు. వైద్యులు కూడ తమ విధుల పట్ల ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా



రోగులకు సేవలు చేస్తున్నారని వెల్లడించారు. వైద్యురాలు డా.శ్రావణి స్థానికంగా నివాసం ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపినట్లు స్పెషల్ అధికారి వివరించారు. ఈప్రజాభిప్రాయసేకరణ జిల్లా కలెక్టర్ రాజకుమారికి ప్రత్యేక నివేదిక పంపడం జరుగుతుందన్నారు. కలెక్టర్ అదేశాల మేరకు తనికీచేయడం జరిగిందన్నారు.

# ప్రమాదంలో గాయపడిన టిడిపి నేత

**: పరామర్శించిన ఇందిరారెడ్డి**



**బనగానపల్లె, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ముస్లిం సామాజిక వర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అల్తాఫ్ హుస్సేన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న రోడ్లు మరియు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి ఇందిరా రెడ్డి, ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె అల్తాఫ్ హుస్సేన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అమ్సన్, షబ్బీర్ వలి, టిడిపి నాయకులు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిలంబం వేసవి శిక్షణ తరగతులు

**: డాక్టర్ శంకర్ శర్మ**

**కర్నూలు సీటీ ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని మున్సిపల్ హైస్కూలు మైదానంలో శిక్షకుడు



మహవీర్ ఆధ్వర్యంలో చిన్నారులకు సిలంబం (కర్రసాము) పై ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ప్రారంభించారు.వేసవి సందర్భంగా చిన్నారులకు ఈకార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. సిలంబం ఎంతో ప్రాచీన క్రీడ అన్నారు. సిలంబం వల్ల విద్యార్థులకు ఏకాగ్రత పెరుగుతుందన్నారు. సిలంబం వల్ల దేహదారుధ్యం మెరుగు పడుతుందన్నారు. అమ్మాయిలు కర్రసాము చేయడం వల్ల ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం తొమ్మిది గంటల లోపు వెసవి శిక్షణ తరగతులు ముగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులకు పండ్లు, త్రాగునీటి బాటిళ్లను డాక్టర్. శంకర్ శర్మ అందజేశారు. ఈకార్యక్రమంలో శిక్షకులు మహవీర్, బహుద్దుర్, మధు భరత్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి, బాబు జగ్జీవన్ రామ్

**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూ పాల్ రెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి భారత దేశ ఉపప్రధాని, బాబు జగ్జీవన్ రామ్" ఆయన జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని ఆర్.ఎస్. రోడ్డు సర్కిల్లో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో 26వ వార్డు మాజీ కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సి హెచ్ మద్దయ్య, పర్ల సుంకన్న, సాయి కృష్ణ, మల్లికార్జున, అశోక్ రెడ్డి, రాజు, శేఖర్, జయన్న పాల్గొన్నారు.

# నేడు ప్రజా పిర్యాదుల స్వీకరణ

**నంద్యాల, ఏప్రిల్ 5,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల కలెక్టరుకార్యాలయంలో నేడు ప్రజా పిర్యాదులు స్వీకరించడము జరుగుతుందని జిల్లా కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈపిర్యాదుల స్వీకరణ కార్యక్రమము ఉదయం 9.30నిమిషాలకు ఉంటుందని చెప్పారు.

# ఉత్తరాంధ్రలో మంత్రి బిసి సుడిగాలి పర్యటన

**నంద్యాల, ఏప్రిల్ 5,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి ఉత్తరాంధ్రలో సుడిగాలి పర్యటన చేశారు. అందులో బాగంగా విజయనగరము జిల్లా బొబ్బిలి నియోకవర్గంలో వేగావతి నదిపై నిర్మిస్తున్న వంతెనను అయన పరిశీలించారు. అలాగే మర్యం జిల్లా పార్వతీపురములో రోడ్డు ఇతర అబివృద్ది పనులను అయన ప్రారంబోత్సము చేశారు. ఈయనకు అక్కడ బారీగా ఘన స్వాగతము పలికారు.

